క్లుప్తంగా

ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం



పరామర్శిస్తున్న ప్రేమ్‌సాగర్‌రావు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 కొత్త రోడ్ ప్రాంతానికి చెందిన కుమ్మరి సదానందం అనే ఆటోడ్రైవర్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆదివారం పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కౌన్సిలర్ తెనుగు లావణ్యదేవేందర్ తదితరులు ఉన్నారు.

పద్మశాలీ సంఘం కార్యవర్గం



నూతన కమిటీతో నాయకులు

జైపూర్: మండలంలోని రామారావుపేట పద్మశాలీ సంఘం గ్రామ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గాదాసు బాపు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిలువేరు సదానందం, మండల అధ్యక్షుడు వేముల మల్లేశ్, ప్రధాన కార్యదర్శి దుస్స భూమన్న తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా బొద్దున రాజేశం, ఉపాధ్యక్షులు బి.వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా సిరిపురం రవికుమార్, కార్యదర్శిగా బి.సంతోశ్, కోశాధికారిగా మేరుగు సంతోశ్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే ఓదెలు

మందమర్రిరూరల్: చెన్నూర్, కోటపల్లి మండలాలకు చెందిన పలువురు యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు మందమర్రిలోని తన నివాసంలో వారికి కండువాలు కప్పారు. పార్టీ నాయకులు దుర్గం నరేశ్, సందీప్, ఫణి, మారుపాక కమల్, జనగామ పవన్, ఆరె ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

25వ సారి రక్తదానం



రక్తదానం చేస్తున్న సురేశ్

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన నటరత్న యూత్ సభ్యుడు ముదురుకోళ్ల సురేశ్ 25వ సారి రక్తదానం చేశాడని యూత్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెన మహేశ్, గుర్రం రాము, గరిగె నర్సయ్య తెలిపారు. వేమనపల్లికి చెందిన జ్యోతికి అత్యవసరంగా రక్తం అవసరం ఉండటంతో మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్‌లో ఆదివారం రక్తం ఇచ్చాడని వారు పేర్కొన్నారు.

నిల్వనీటిని తొలగించుకోవాలి



నీటిని తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని ప్రజలు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాల పాటు, నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు పంక్చర్ దుకాణాల వద్ద టైర్లలో నిల్వ ఉన్న వర్షపు నీటిని సిబ్బందితో ఆదివారం తొలగింపజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు వారంలో ఒకసారి ఇంట్లో, ఇంటి పరిసర ప్రాంతాల్లో నిల్వ నీటిని తొలగించే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలన్నారు. అప్పుడే దోమల వృద్ధి లేకుండా ఉంటుందన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

కోటపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రవీందర్ డిమాండ్ చేశారు. కోటపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆదివారం సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఆసుపత్రిలో జ్వరాలతో బాధపడుతున్న వారితో మాట్లాడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. నాయకుడు అనిల్ తదితరులు ఉన్నారు.

గణపయ్యకు పూజలు



భీమారంలో అన్నదానం చేస్తున్న దాతలు



మందమర్రిరూరల్: ప్రాణహిత కాలనీ గణేశ్ మండపం వద్ద పూజలో పాల్గొన్న భక్తులు

జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల వద్ద గణపయ్యలు భక్తులతో ఘనమైన పూజలందుకుంటున్నాయి. ఆదివారం మంచిర్యాలలోని రాంనగర్, గౌతమినగర్ శివాజీ గణేశ్ మండలి, రాళ్లపేట్ మణికంఠ గణేశ్ మండలి ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. పలుచోట్లతోపాటు, చింతపండులో మిత్ర గణేశ్‌మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు పూజలు చేశారు. బెల్లంపల్లిలో ప్రతిష్ఠించిన గణనాథులకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పూజలు చేశారు. పలు చోట్ల నిర్వహించిన అన్నదానం, కుంకుమపూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నాయకులు ఉన్నారు. - సాక్షి నెట్‌వర్క్



కాసిపేట మండలం దేవాపూర్‌లో..



జన్నారంలో..



భీమిని: కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు



మంచిర్యాల అర్బన్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే



మంచిర్యాల గౌతమినగర్ శివాజీ వినాయకమండలి వద్ద అన్నదానం



చెన్నూర్ మండలం ముత్తరావుపల్లిలో..



బెల్లంపల్లి: పూజిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య



మంచిర్యాలలో సరస్వతి పూజలో భక్తులు



దండేపల్లి: పద్మశాలీ సంఘం గణపతి వద్ద..



హాజీపూర్‌లో..



కాసిపేట మండలం ముత్యంపల్లిలో..

ప్రభుత్వ పథకాలపై ప్రచారం



సంజీవయ్యకాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రెడ్డి కాలనీ, సంజీవయ్య కాలనీల్లో ఆదివారం ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యే దివాకర్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూనే, పథకాలు అందకుండా ఉన్నవారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

మంచిర్యాలక్రైం: గణేశ్ నవరాత్రుల ముగింపులో నిర్వహించే శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రాంనగర్‌లో యువ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆదివారం పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ శోభాయాత్ర నిర్వహించే సమయంలో వాహనం, విద్యుత్ సౌకర్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారుల నిబంధనలు, రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర నిర్వహించాలన్నారు. ఎలాంటి సమస్య తలెత్తిన 100 డయల్‌కు సమాచారం అందించాలన్నారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

చెన్నూర్: గణేశ్ నిమజ్జనం ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ వాసుదేవరావు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఊరేగింపు త్వరగా ప్రారంభించి నిర్ణీత సమయంలో నిమజ్జనాన్ని పూర్తయ్యేలా సహకరించాలన్నారు. మున్సిపాలిటీ, మండలంలో నిమజ్జన ఊరేగింపునకు డీజేల వినియోగానికి అనుమతి లేదన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని కన్నాల పంచాయతీలో రూ.20 లక్షల నిధులతో నూతన పంచాయతీ భవన నిర్మాణం, రూ.5 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించతలపెట్టిన సైడ్ డ్రైన్ అభివృద్ధి పనులకు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అనంతరం పాతబెల్లంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వినాయ మండపం వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, సర్పంచులు స్వరూప, ప్రమీల, ఎంపీటీసీ సుభాష్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌గౌడ్, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైయినేజీ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని 21వ వార్డులో రూ.70 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో ఆదివారం సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దివాకర్‌రావు భూమిపూజ చేశారు. మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, గరిగంటి కొమురయ్య, గరిగంటి సరోజన పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే రుణం తీర్చుకుంటా

● మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు



మహిళలకు చీరెలు అందజేస్తున్న ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాలటౌన్: వచ్చే ఎన్నికల్లో మంచిర్యాల నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని మాజీ ఎమ్మెల్సీ, ఎన్నికల స్ట్రాటజీ కమిటీ చైర్మన్ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం బతుకమ్మ చీరెలను డీసీసీ అధ్యక్షురాలు సురేఖతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడినా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని అన్నారు. మంచిర్యాల ప్రజలు తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగకుండా చూడాలి



ప్రవీణ్‌ను సన్మానిస్తున్న ఏమాజీ, తదితరులు

బెల్లంపల్లి: ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ కోరారు. ఆదివారం కొత్తగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ ఇంటికి వెళ్లి బీజేపీ శ్రేణులు సన్మానించారు. ఈసందర్భంగా ఏమాజీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ప్రవీణ్ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతమైన పదవులు రావాలని ఆకాంక్షించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నాయకులు ప్రకాశ్, ప్రభాకర్ ఉన్నారు.

నస్పూర్: బెల్లంపల్లిలో ప్రవీణ్‌ని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు స్వామి, విజయ్‌కుమార్, పవన్‌కుమార్ ఉన్నారు.

‘వైద్యశాఖ నిర్లక్ష్యంతోనే జ్వరాలు’

కాసిపేట: వైద్యశాఖ నిర్లక్ష్యంతోనే గిరిజన గూడాల్లో జ్వరాలు ప్రబలుతున్నాయని ఆదివాసీ సంఘాల నాయకులు విమర్శించారు. ఆదివారం దేవాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గట్రామ్‌పల్లి, సాలేగూడం, పెద్దపూర్, దేవాపూర్, పెద్దగూడం, సోనాపూర్, నాయకపుగూడం ఆదివాసీ గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలడానికి వైద్యశాఖే కారణమన్నారు. ఆదివాసీ గూడాల్లో వైద్యశిబిరం నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆత్రం జంగు, కొడప జయరాం, కొడప లింగు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి



రోగులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని సీపీఎం నాయకులు అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని ఆదివారం సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యం సరిగా అందడం లేదన్నారు. వ్యాధి నిర్ధారణ రిపోర్టులు రెండు రోజుల తర్వాత ఇస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులు సమయ పాలన పాటించడం లేదన్నారు. ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. అధికారులు ఆస్పత్రిలో వసతులు మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాశ్, దాసరి రాజేశ్వరి, దుంపల రంజిత్‌కుమార్, దూలం శ్రీనివాస్, జిల్లాకమిటీ సభ్యులు కుమారస్వామి, రజిత, కిషన్ ఉన్నారు.

ఇంటింటికీ గ్యారెంటీ కార్డుల పంపిణీ



గ్యారంటీ కార్డులు అందిస్తున్న నాయకులు

మందమర్రిరూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేస్తోందని టీపీసీసీ మెంబర్ నూకల రమేశ్ తెలిపారు. మండలంలోని వెంకటాపూర్, గుడిపెల్లి గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతీ మహిళకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తదితర హామీలు అమలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆదరించి గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచందర్ నాయకులు శంకర్, ఆకుల అంజి తదితరులు ఉన్నారు.

బతుకమ్మ ఆడి.. నిరసన తెలిపి

దండేపల్లి: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరింది. ఆదివారం దండేపల్లిలో అంగన్‌వాడీలు రిలే దీక్ష శిబిరం వద్ద బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆదివారం వినాయక విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

ఆర్‌కేపీలో ‘స్వచ్ఛతా హీ సేవా’



పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

రామకృష్ణాపూర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ బీజోన్ ఏరియాలో ఆదివారం మ్యాసివ్ క్లీనింగ్ చేపట్టారు. స్థానిక రాజీవ్‌చౌక్ నుంచి బీజోన్ మార్కెట్ ఏరియా వరకు చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయొద్దన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయించాలి

పాతమంచిర్యాల: బీసీలకు జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు కోరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన 44 సీట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ఈ విషయంపై ఢిల్లీలోని అగ్రనేతలతో మాట్లాడి నిర్ణయించనున్నట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో నాయకులు పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

‘మన్‌కీ బాత్’ను వీక్షించిన కమలనాథులు



ప్రధాని ప్రసంగాన్ని వింటున్న బీజేపీ శ్రేణులు

బెల్లంపల్లి: ప్రధాని మోదీ 105వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బెల్లంపల్లిలో కమలనాథులు వీక్షించారు. ఆదివారం బెల్లంపల్లిలోని ఓ నాయకుడి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్, రాష్ట్ర కౌన్సెల్ సభ్యుడు రేవెల్లి రాజలింగు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వెంకటకృష్ణ, శ్రేణులు సబ్బని రాజనర్సు, వెంకటేశ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల సమావేశం

మంచిర్యాలటౌన్: జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ల కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను తీర్మానం చేయగా, అడ్వాన్స్ లేకుండా ప్రోగ్రాం బుక్ చేసినా, టేకింగ్‌కు వెళ్లిన వారిపై అసోసియేషన్ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అన్ని మండలాల అసోసియేషన్ సభ్యుల పదవీకాలం మూడేళ్లుండాలని, ఎవరైనా భవనాలు కట్టుకుంటే, అసోసియేషన్ తరఫున రూ.10 వేలు ఇవ్వాలని తీర్మానించారు. సమస్యల విభాగాన్ని ఏర్పాటు చేసి, ఆ కమిటీకి సభ్యులుగా మొగిలి సత్యం, లక్కి మల్లికార్జున, ఏ.రాజ్‌కుమార్‌ను నియమించారు. అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో రాష్ట్ర అసోసియేషన్ నిర్వహించే ఫొటోగ్రాఫర్ల పండుగ, ఫొటో ఎక్స్‌పో గోడప్రతులను ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కలర్స్ సతీశ్‌కుమార్, కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి శ్రీపతి రవి, రాష్ట్ర కార్యదర్శి మహావీర్ రాము పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు కబడ్డీ పోటీలు

వేమనపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ ఆధ్వర్యంలో వేమన యూత్ గణేశ్ మండలి వద్ద సోమ, మంగళవారాల్లో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామ పంచాయతీ లెవల్‌లో కబడ్డీ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9640669050, 9948393816 సెల్‌నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

శంకర దాసమయ్య మహోత్సవం

చెన్నూర్: మేరు కులస్తుల ఆరాధ్యదైవం శంకర దాసమయ్య మహోత్సవాన్ని పట్టణంలోని మేరు సంఘ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడె గట్ల చందర్ మాట్లాడుతూ ఏటా శంకర దాసమయ్య ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన గట్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి రాజబాపు, పట్టణ అధ్యక్షుడు రాపర్తి శ్యామ్ సుందర్, జిల్లా నాయకులు సత్యనారాయణ, మల్లికార్జున్, హన్మయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

కనుల పండువగా గోపాల కలువలు

లక్సెట్టిపేట: మండలంలోని జెండా వెంకటాపూర్‌లోని కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గణేశ్ మండపంలో ఆదివారం గోపాల కలువలు కనుల పండువగా జరిగింది. శ్రీ కృష్ణ గోపికల వేషధారణతో పాటలు పాడుతూ నాటిక ప్రదర్శించారు. అనంతరం లచ్చయ్య, అంజయ్య, సుగుణ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

‘నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం’

తాండూర్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల కృష్ణ దేవరాయలు ఓ ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దయిందని తెలిపారు. ఎంతో పట్టుదలతో పరీక్షకు సిద్ధపడిన విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్డు పాలవుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు.

సన్మానం

మందమర్రిరూరల్: ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారిగా ఆదివారం మందమర్రి బ్రాంచికి వచ్చిన రాజ్ కుమార్‌ను ఏరియాలోని ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ నాయకులు సన్మానించారు. బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, ఉన్నారు.